# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 459 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.07.09.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి









## భారత్-అమెరికా మధ్య ప్రత్యేక బంధం ఉంది.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

రెండు దేశాలు కొన్ని సందర్భాల్లో మాత్రమే విభేదిస్తాయి. మోదీ గొప్ప ప్రధాని. నేనెప్పుడూ మోదీతో స్నేహంగా ఉంటా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన ప్రధాని మోదీ. ఇరు దేశాల మధ్య సానుకూల సంబంధాలున్నాయి : ప్రధాని నరేంద్ర మోదీ.

## హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ వద్ద నిమజ్జనాలు పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జనాలను పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి. నిమజ్జనం ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి. నిమజ్జనం విధుల్లో పాల్గొన్న సిబ్బందిని అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి.నిమజ్జనాలు పూర్తయ్యేవరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించిన సీఎం.

## ప్రజా భవన్ లో మంత్రి సీతక్కను కలిసిన నీట్ క్వాలిఫైడ్ విద్యార్థులు, తల్లిదండ్రులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించినా సుప్రీంకోర్టు తీర్పు కారణంగా కౌన్సిలింగ్ కు హాజరు కాలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థులు తెలంగాణ బిడ్డలమైనప్పటికీ కేవలం ఇంటర్మీడియట్ పొరుగు రాష్ట్రాల్లో చదవడం వల్ల తమ నష్టపోతున్నామని సీతక్క దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థులుసంబంధిత శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు.

## కుమార్తె శ్రీజవహానికి హాజరు కావలసిందిగా రెండవ ముఖ్యమంత్రి కి ఆహ్వానం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

మంత్రి రామానాయుడు కుమార్తె శ్రీజ వివాహానికి హాజరుకావలసిందిగా పవన్ కళ్యాణ్ ని ఆహ్వానించిన నిమ్మల దంపతులు.

## ఫామ్ హౌస్లో కవిత వ్యాఖ్యలపై చర్చ?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్తో మాజీ మంత్రి హరీష్ రావు ఎర్రవల్లి ఫామ్ హౌస్లో భేటీ అయ్యారు. కవిత ఆరోపణల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. కేటీఆర్ గత ఆరు రోజులుగా ఫామ్ హౌస్లోనే ఉన్నారని సమాచారం. భేటీలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్తుపై చర్చించినట్లు తెలుస్తోంది.

## సెప్టెంబర్ 9న హన్మకొండలో జరిగే లంబాడీల ఆత్మగౌరవ మార్చ్ ను విజయవంతం చేయండి.

### పిలుపునిచ్చిన లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ సమన్వయకర్తలు : గుగులోత్ రాజు నాయక్, అంగోత్ వినోద్ లోక్ నాయక్.

**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 6 న్యూస్**




తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలు ఎస్టీలు కాదని దొడ్డదారిన రిజర్వేషన్ అనుభవిస్తున్నారని సుప్రీంకోర్టులో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మరియు మాజీ ఎంపీ సోయం బాపూరావు దాఖలు చేసిన పిటిషన్లను నిరసిస్తూ, ఈ అసత్య ఆరోపణల పై నిరసనగా సెప్టెంబర్ 9న హన్మకొండ లో జరిగే లంబాడీల ఆత్మగౌరవ మార్చ్ ను విజయవంతం చేయాలని లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ రాష్ట్ర సమన్వయకర్తలు గుగులోత్ రాజు నాయక్, ఆంగోత్ వినోద్ లోక్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిజాం రాష్ట్రంలోనే లంబాడీలు ఎస్టీ జాబితాలో ఉన్నారని, కావాలని రాజకీయ కుట్రలో భాగంగానే భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మరియు మాజీ ఎంపీ సోయం బాపురావు కుట్ర పన్నుతూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారని పేర్కొన్నారు. ఈ అసత్య ఆరోపణలను ఎదుర్కొనేలా లంబాడీలు సంఘటితం కావాలని, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 9న నక్కలగుట్ట టాను నాయక్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే లంబాడీల ఆత్మగౌరవ మార్చ్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ స్టీరింగ్ కమిటీ సమన్వయకర్తలు డాక్టర్ చందు నాయక్, లకావత్ రవీందర్ నాయక్, భూక్య రాజు నాయక్, కెలోతు బిక్షపతి నాయక్ అజ్మీర శ్రీరామ్ నాయక్, వాలు నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మురళి నాయక్, మోహన్ నాయక్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి బాధ్యులు భూక్యా రమేష్ నాయక్, తిరుపతి నాయక్, అశోక్ నాయక్, ఆలోజి నాయక్, సునీల్ నాయక్, అఖిల్ నాయక్, చందూలాల్ నాయక్ కాకతీయ యూనివర్సిటీ బంజారా విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించండి - తురకపాలెం మరణాలపై సీఎం అత్యవసర సమీక్ష

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**



తురకపాలెం గ్రామస్థులకు 'మెలియోయిడోసిస్' వ్యాధి లక్షణాలు ఉన్నట్టు వైద్యాధికారులు అనుమానం – తీవ్రత ఎక్కువగా ఉన్నవారికి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశం గుంటూరు జిల్లా తురకపాలెంలో జులై, ఆగస్ట్ నెలల్లో 20 మంది చనిపోవడానికి గల కారణాలపై దృష్టి పెట్టి ముందుగా అనుమానిత లక్షణాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అన్నికోణాల్లోనూ పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం శని, ఆది వారాలు ప్రత్యేక వైద్య బృందాలు తురకపాలెం పంపించాలని, గ్రామంలోని అందరికీ నిర్దేశిత 42 వైద్య పరీక్షలు నిర్వహించి సోమవారం కల్లా హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలన్నారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు. దీనిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించి అనారోగ్య తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశించారు. గత రెండు నెలలుగా గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో సంభవిస్తున్న వరుస మరణాలపైనా, ఆ గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్యారోగ్య శాఖాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయంలో దీనిపై చర్చించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఎయిమ్స్ సహా కేంద్ర వైద్య బృందాలు రప్పించాలని, అవసరమైతే అంతర్జాతీయ వైద్యుల సాయం తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. పీల్చే గాలి, తాగే నీరు, తినే తిండి, భూమి ద్వారా బ్యాక్టీరియా వ్యాపించే అవకాశం ఉందని అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. తురకపాలెంలో అందరికీ సురక్షిత తాగునీరు అందించాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం, ఆహారంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతీ రోగిని వైద్య పర్యవేక్షణలో ఉంచి, హెల్త్ ప్రొఫైల్ నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కొత్త కేసులు ఏమాత్రం నమోదు కాకూడదని తెలిపారు. పరిస్థితులు నియంత్రణలోకి రావాలని, స్థానికుల్లో నమ్మకాన్ని పెంచాలన్నారు. జ్వరంతో బాధపడుతున్నవారి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సీఎం సూచించారు. మెలియోయిడోసిస్ ప్రధానంగా భూమిలోనూ, నిల్వ నీరులో, తడి నేలలో ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో, వరదల సమయంలో వ్యాప్తి చెందుతుందని వైద్యాధికారులు తెలిపారు. డయాబెటిస్, కిడ్నీ, లివర్ సమస్యలు ఉన్నవారు ,వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు రైతులు, నీటిలో ఎక్కువగా పనిచేసేవారు ఈ వ్యాధికి గురయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు చెప్పారు. మట్టిలో, నీటిలో ఉన్న బ్యాక్టీరియా గాయాలు లేదా చర్మ పగుళ్ల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు. కాలుష్యమైన నీరు తాగినా, ఒక్కోసారి శ్వాస ద్వారా కూడా సంక్రమించవచ్చని చెప్పారు.

## పబ్లిక్ పల్స్ బాగా పట్టేసిన సీఎం రేవంత్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



సెప్టెంబర్ 6 పబ్లిక్‌తో ఎలా ఉండాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలిసినంతగా ఎవరికీ తెలియదమో ?. వరదలు వచ్చినప్పుడు హైదరాబాద్ లో పలు కాలనీల్లోకి ప్రోటోకాల్ లేకుండా వెళ్లిపోయినప్పుడు అందరూ పబ్లిసిటీ స్టంట్ అనుకున్నారు. కానీ ఆయన అక్కడి వరకూ వెళ్లే వరకూ ఉన్నతాధికారులకు తప్ప ఎవరికీ తెలియదు. ఇప్పుడు గణేష్ నిమజ్జలనాల సమయంలోనూ ఆయన అదే విధంగా పబ్లిక్ ను ఆశ్చర్యపరిచారు. ఎలాంటి ప్రోటోకాల్.. అధికారిక వాహనాలు లేకుండా నేరుగా ట్యాంక్ బండ్ మీదకు సీఎం వచ్చేశారు. నిజానికి నిమజ్జనాల సమయంలో సీఎం అక్కడికి వస్తున్నారంటే ఉండే గందరగోళం సంగతి చెప్పాల్సిన పనిలేదు. ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడతారు. కానీ ఎలాంటి సమస్యలు రాకుండా ఖైరతాబాద్ గణేశు ని నిమజ్జనం పూర్తి అయిన తర్వాత.. సాధారణ భక్తుడిలా ట్యాంక్ బండ్ మీదకు వచ్చారు. గణపతి బప్ప మోరియా నినాదాలు చేశారు. భక్తులను ఉత్సాహపరిచారు. విధుల్లోఉన్న వారిని అభినందించారు. రేవంత్ రెడ్డి ఇలా రావడం వల్ల భాగ్యనగర్ ఉత్సవ సమితి కూడా సంతృప్తి వ్యక్తం చేసింది. ఏర్పాట్లు బాగున్నాయి. సీఎం కూడా అటెన్షన్ చూపించారు. ఇలా చేయడం సీఎం రేవంత్ కు కూడా బాగా ఉపయోగపడుతుంది. ఆయన సింప్లిసిటీని అందరూ ఇష్టపడతారు. ఎలా చూసినా పబ్లిక్ పల్స్ బాగా పట్టిన సీఎం అని చెప్పుకోవచ్చు

# ఉత్తమ ఉపాధ్యాయుడు భూక్యా నాగేష్ (ఎస్ఏ తెలుగు)

## నిరంతరం విద్యార్థుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

పాఠశాల ప్రగతికి తన వంతు బాధ్యతగా కృషి చేయడం,... పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం,చదువు విలువలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయడం,పోటీ పరీక్షలకు సంబంధించి తర్ఫీదు ఇవ్వడం లాంటి కార్యక్రమాలతో నిరంతరం విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం నందు తెలుగు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు భూక్య నాగేష్. 2019 నుంచి 10వ తరగతి విద్యార్థులకు విద్యాబోధనే కాకుండా ప్రతీ సంవత్సరం వంద శాతం పలితాలతో కనీసం 2లేదా 3గురికి 10పాయింట్లతో సాధించడం ఆయన కృషికి నిదర్శనం... ఇప్పటి వరకు ఒక్కరు కూడా ఫెయిల్ కాకపోవడం విశేషం.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం భూక్య నాగేష్ చేస్తున్నా కృషి గాను గుర్తించి బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు వారి తల్లి దండ్రులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్విరాన్మెంటల్ ఐకాన్ అవార్డు అందుకున్న విశ్వామిత్ర చౌహాన్



**నివాస్ న్యూస్ బూర్గంపాడ్**

పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత మూడు సంవత్సరాలుగా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ను జర్నలిస్ట్ దినోత్సవం సందర్భంగా బుర్గంపాడు ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పలు రంగాల్లో సమాజ సేవలు చేస్తున్న వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ ను జబర్దస్త్ ఫేమ్ దొరబాబు రైజింగ్ రాజు చేతుల మీదగా ఎన్విరాన్మెంటల్ ఐకాన్ అవార్డును అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం ప్రకృతి ప్రేమికుడు ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు

# మానవతా మూర్తి - పీట్ల కథాల్ 20 వేల ఆర్థిక సహాయం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6: సమాజంలో కొందరి జీవన విధానం, సహాయస్ఫూర్తి, అనేక మందికి ఆదర్శంగా నిలుస్తుంది. ఇలాంటి మానవతా గుణాలను ప్రదర్శిస్తూ, మెడికల్ ఖర్చుల భారం మోయలేక ఇబ్బందులు పడుతున్న ప్రగతి నగర్ కు చెందిన బోదాస్ నర్సింహులుకు ఆర్థిక సహాయం అందించారు దాత, చిరు వ్యాపార వేత్త పీట్ల కథాల్. ఈ సందర్భంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులను భరించలేని స్థితిలో ఉన్న నర్సింహులు కుటుంబానికి పీట్ల కథాల్ రూ.20,000 ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన కథాల్ ఈ ఉదారతపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "పార్టీ, కులం, మతం అనే తేడా లేకుండా సహాయం చేయడం నిజమైన మానవత్వం. కథాల్ చూపిన దాతృత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శం" స్థానిక ప్రజలు ప్రశంసలతో ముంచెత్తారు. వైద్య సేవలు ఎంత ఖరీదైనవో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న పేద కుటుంబాలకు భరోసానిచ్చే చేయూత చాలా గొప్పదని ప్రజలు అభిప్రాయపడ్డారు. కష్టకాలంలో పీట్ల కథాల్ అందించిన రూ.20 వేల సహాయం నర్సింహుల కుటుంబానికి ఆశాజ్యోతి లాంటిదిగా నిలిచింది. "ఇబ్బందుల్లో ఉన్నవారిని ఆదుకోవడం మన మానవ ధర్మం" అని పీట్ల కథాల్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ, "ఇలాంటి పరిస్థితుల్లో మాకు అండగా నిలిచి ఆపద్బాంధవుడిలా ఆదుకున్నందుకు పీట్ల కథాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలు, యువత, సంఘ ప్రతినిధులు పీట్ల కథాల్ ని అభినందిస్తూ, "సమాజంలో ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు ఉండాలని కోరుకున్నారు.

# ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ ను సన్మానించిన హరిత దీక్ష వ్యవస్థాపకులు కె.ఎన్ రాజశేఖర్ మరియు నైనిక రజువా



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఐఏఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ప్రకృతి ప్రేమికులు కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు మాళోత్ బాలు నాయక్. అదే విధంగా బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విద్యాలయం బాబుకాంప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ సన్మానం పొందారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకృతి హరిత దీక్ష అండ్ గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకులు,సింగరేణియన్ (మన్ కీ బాత్) కె ఎన్ రాజశేఖర్ ఆయనను ప్రత్యేకంగా శాలువా కప్పి సత్కరించారు. ప్రకృతి హరిత దీక్ష తీసుకొని,మొక్కలు నాటుతూ,స్టీల్ బాటిల్స్ లలో నీళ్లు తాగాలని, ప్లాస్టిక్ బాటిల్స్ లలో నీళ్లు తాగవద్దని,అందరూ కాటన్ బ్యాగ్స్ వాడాలని ప్రచారం చేస్తూ,తను పాటిస్తూఅదేవిధంగా బోకేల బదులుగా మొక్కలు బహుమతిగా 1000 మొక్కలను అందించి, ప్రజా సంఘాల వేదికపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ప్రకృతి కవి జయరాజ్,నాగ సీతారాములు,మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మరియు అందరి ప్రశంసలు అందుకున్న నైనిక రజువా నూరు వరహాల మొక్కను బహుమతిగా అందజేసిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కె ఎన్ రాజశేఖర్ మాట్లాడుతూ. టీచర్ బాలు నాయక్ ప్రకృతి హరిత దీక్ష తీసుకొని తను పనిచేసిన పాఠశాలలో ప్రకృతి హరిత దీక్ష లో భాగంగా హెర్బల్ గార్డెన్ మరియు కొన్ని వందల మొక్కలు నాటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నైనిక రజువా తల్లి దండ్రులు దశరథ్ రజువా ఝాన్సీ పాల్గొన్నారు

# చుంచుపల్లి మండలంలో వైద్య చరిత్ర సృష్టి

## విశ్వాస్ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స చేసిన డాక్టర్ విజయ్‌కుమార్



చుంచుపల్లి విద్యానగర్ కాలనీకి చెందిన ప్రముఖ సర్జన్ డాక్టర్ విజయ్‌కుమార్ ఎం.ఎస్. లాప్రోస్కోపిక్ పద్ధతిలో ఓ మహిళా పిత్తాశయం నుంచి 106 రాళ్లను తొలగించి వైద్యరంగంలో విశేష కీర్తి సాధించారు.

ప్రత్యేకత ఏమిటంటే..

ఇంతకుముందు ఆయనే మరో మహిళ పిత్తాశయం నుంచి 96 రాళ్లు తొలగించి రికార్డు సృష్టించగా, ఈసారి తన స్వంత రికార్డును తానే అధిగమించారు. అసుపత్రి మేనేజ్మెంట్ ఈ విజయాన్ని గర్వకారణమని పేర్కొనగా, శస్త్రచికిత్స సాఫల్యంపై పేషెంట్ కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రాణాలకు కొత్త వెలుగుని అందించిన డాక్టర్ విజయ్‌కుమార్ కు అందరూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# ఘనంగా గద్వాల్ 2.బి ఎహ్ కే హౌసింగ్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమం.

## లబ్ధిదారులతో కలిసి మంత్రుల సహపంక్తి భోజనం



నివాస్ న్యూస్ ప్రతినిధి గద్వాల్ తో నాకు ప్రత్యేక అనుబంధం ఉందని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్య పేదోడి ఇంటి కలను నిజం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రి.వాకిటి శ్రీహరి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం గద్వాల్ లో 2.బి ఎహ్ కే హౌసింగ్ కాలనీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రులు లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గద్వాల్ తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి పేర్కొన్నట్లుగా "రాష్ట్రంలోని ఏ మూలకు వెళ్లిన ఇందిరమ్మ ఇచ్చిన ఇల్లు,భూమి మాత్రం ఉంటదని" అన్న సందర్భాలను గుర్తుచేశారు. గతంలో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద బడుగు బలహీన వర్గాల కోసం 108, 104 అంబులెన్స్ సేవలు, ఉచిత గుండె ఆపరేషన్ వంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆయన నిజమైన ప్రజా హిత నాయకుడని గుర్తు చేశారు. అదే విధంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల కేటాయింపు జరిపి, ఇంటి నిర్మాణంలో దశలవారీగా బిల్లులు చెల్లించడం ద్వారా పేదోడి ఇంటి కల నిజం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబానికి జీవితంలో పెద్ద కల అని, ఆ కలను నిజం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

# వైభవంగా ముగిసిన వర్తక సంఘం గణపతి నవరాత్రి ఉత్సవాలు



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ లో వర్తక సంఘం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు అతి వైభవంగా వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ నవరాత్రుల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భరతనాట్యాలు, హోమాలు, కీర్తనలు అన్నప్రసాదాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి. పాల్వంచ మార్కెట్ మొత్తం కూడా మంచిగా ఉండాలని వ్యాపారం మంచిగా ఉండాలని గణనాధునికి ప్రత్యేక పూజలు జరపడం జరిగింది అని ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్ తెలియజేశారు. గణపతి నిమజ్జనం ఊరేగింపులో కార్యక్రమంలో వర్తక సంఘం శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి ఊరేగింపు రథం దగ్గరికి కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ కడారు సుజాత వచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ ఊరేగింపులో అంబికా దర్బార్ ఏజెన్సీ అంగులూరి ప్రసాద్ ఐదు అడుగుల అంబికా దర్బార్ అగర్బత్తిని వెలిగించి ప్రత్యేకతను చాటారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉప్పు శెట్టి రాకేష్ , దోగిపర్తి సతీష్, బచ్చు శ్రీనివాస్, వసుంధర జ్యూవెలరీ సంక రాము, ఆడెపు నాగరాజు, పెండ్యాల సతీష్, గర్రె శివ శేగు జనార్ధన్ బచ్చు రామ్ కుమార్, నాంపల్లి వేణు, కంటాల హరీష్,అపోలో ప్రకాష్ పాల్గొన్నారు.

# ప్రజా భవన్ లో మంత్రి సీతక్కను కలిసిన నీట్ క్వాలిఫైడ్ విద్యార్థులు, తల్లిదండ్రులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించినా సుప్రీంకోర్టు తీర్పు కారణంగా కౌన్సిలింగ్ కు హాజరు కాలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థులు తెలంగాణ బిడ్డలమైనప్పటికీ కేవలం ఇంటర్మీడియట్ పొరుగు రాష్ట్రాల్లో చదవడం వల్ల తమ నష్టపోతున్నామని సీతక్క దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థులుసంబంధిత శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు.

# సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ కు అస్వస్థత!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 06**

సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనను జూబ్లీహిల్స్ లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. శనివారం ఉదయం ఆయన శ్రీశైలం వెళ్లి వస్తుండగా అస్వస్థతకు గురైనట్టు సమాచారం. వెంటనే పోలీస్ ఉన్నతాధికారులు ఆపోల్ ఆస్పత్రికి వెళ్లి ఆయ నను పరామర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై దర్యాప్తు చేయడానికి ప్రవీణ్ హైదరాబాద్‌కు వచ్చినట్టు సమాచారం. హైదరాబాద్ రాగానే కోఠిలో సిబిఐ కార్యాలయంలో అధికారులతో ఆయన రెండు గంటలపాటు సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం అధికారులతో పలు అంశాలపై చర్చించ డంతో పాటు, కాళేశ్వరం కమిషన్ ప్రాజెక్టు సంబంధిం చిన నివేదికపై ఆరా తీసినట్లు సమాచారం. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్ఏ) రిపోర్ట్ ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన కాళేశ్వ రం నివేదికపై సిబిఐ విచారణ చేపట్టాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిన విషయం తెలిసిందే. వెంటనే సిబిఐ డైరెక్టర్ హైదరాబాద్ రావడంతో హాట్ టాఫిక్‌గా మారింది

# హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టు.

**చర్లపల్లిలో మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ ఆపరేషన్.**
**రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యం.**
**32 వేల లీటర్ల రా మెటీరియల్ స్వాధీనం.**
**13 మందిని అరెస్ట్ చేసిన మహారాష్ట్ర పోలీసులు.**

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6 తయారీదారులు, సరఫరాదారుల నెట్‌వర్క్ గుట్టురట్టు. ఫ్యాక్టరీలో పెద్దఎత్తున ఎండీ డ్రగ్స్ తయారీ. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా అవుతున్నట్టు గుర్తింపు. కెమికల్ ఫ్యాక్టరీ మాటున డ్రగ్స్ తయారీ. బంగ్లాదేశీ మహిళ అరెస్ట్‌తో బయటపడ్డ డ్రగ్స్ గుట్టు.




# బాలాపూర్ గణపతి లడ్డు సరికొత్త రికార్డు!



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6

బాలాపూర్ గణనాథుడి లడ్డూ వేలంపాటలో సరికొత్త రికార్డు నమోదైంది. గతంలో కంటే ప్రస్తుతం అత్యధిక ధర పలికింది. ఈసారి మొత్తం 38మంది సభ్యులు ఈ వేలంలో పాల్గొన్నారు. గతంలో వేలంపాటల్లో లడ్డూ దక్కించుకున్న 31మందితోపాటు మరో ఏడుగురు పాల్గొన్నారు. వీరు రూ.30.01లక్షలతో పాటు రూ.500 నాన్ రిఫండబుల్ డిపాజిట్ చేశారు. అయితే, గతేడాది 2024 సంవత్సరం బాలాపూర్ గణపతి లడ్డూ రూ.30,01,000 పలికింది. కాగా.. ప్రస్తుతం నిర్వహించిన వేలంపాటలో లడ్డూ ధర రూ.35లక్షలు పలికింది. కర్మన్ ఘాట్ కు చెందిన లింగాల దశరథ్ గౌడ్, వేలం పాటలో దక్కించుకున్నారు.ఖైరతాబాద్ గణేశుడి తరువాత భాగ్యనగరంలో అందరి దృష్టిని ఆకర్షించేది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలంపాట. ఇక్కడి గణనా థుడి చేతిలో ఉండే లడ్డూ వేలం పాటతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుంది. లడ్డూను ఎవరు దక్కించు కుంటే వారింట సిరి సంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందుకే బాలాపూర్ గణపతి లడ్డూ ను దక్కించుకునేందుకు తీవ్ర పోటీ ఉంటుంది. 31 ఏళ్లుగా ఇక్కడ లడ్డూ వేలం పాట కొనసాగుతుంది.

# గణపతి నిమజ్జనంలో అపశృతి!



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6 గణపతి నిమజ్జన సమయంలో వేర్వేరు ప్రదేశాల్లో వేర్వేరు ప్రమాదాలు జరిగాయి. యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు హరిద్వార్ లోనే గణేశ్ నిమజ్జనంలో విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలోని చెరువులో శుక్రవారం తెల్లవారుజామున వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. నిమజ్జనం కోసం క్రేన్‌తో విగ్రహాన్ని ఎత్తి దింపుతు న్నారు. ఈ సమయంలో ఒక్కసారి గా క్రేన్ వైర్ తెగిపోయింది. దీంతో భారీ వినాయక విగ్రహం దాని కింద ఉన్న భక్తుల మీదకు పడిపోయిం ది. ఈ ప్రమాదంలో ఇద్దరు భక్తులకు తీవ్ర గాయాల య్యాయి. వెంటనే పోలీసులు, గ్రామస్థులు సహాయక చర్యలు చేపట్టారు. అయితే గాయపడిన ఇద్దరు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్లో గిరిజన ఆశ్రమ విద్యార్థినుల ఆందోళన



జనగాం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6

మా సార్ ను అక్రమంగా డిప్యూటేషన్ చేశారంటూ.. పచ్చి మంచినీళ్లు ముట్టకుండా... ఉదయం 7 గంటల నుండి నీరసన... పై అధికారులు వచ్చేవరకు లేచేది లేదంటూ.. భీష్మించుకు కూర్చున్న విద్యార్థినిలు... తప్పు చేసిన వారిని ఇక్కడే ఉంచి... తప్పు చేయని మాసారుని పంపడమేంటని ఆగ్రహం... మా సార్ ను మాకు తిరిగి పంపకపోతే...ఇక్కడే మందు తాగి చస్తామని బైటాయింపు...


# సెప్టెంబర్ నెల 10న ఎన్నికల సంఘం కీలక భేటీ




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6

అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధానాధికారులు (సీఈవో)లతో ఈసీ భేటీ దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్రాల ఎన్నికల అధికారులతో చర్చలు.

# హైదరాబాద్ అడ్డాగా భారీగా డ్రగ్స్ రాకెట్!



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 06

హైదరాబాద్ శివార్లలోని చర్లపల్లి పారిశ్రామిక ప్రాం తం కేంద్రంగా నడుస్తున్న అతిపెద్ద డ్రగ్స్ రాకెట్‌ను ముంబై పోలీసులు ఛేదించారు. ఓ రసాయన ఫ్యాక్టరీ ముసుగులో మాదకద్రవ్యాలు తయారు చేస్తున్న ఈ ముఠా గుట్టును రట్టు చేసి, సుమారు రూ. 12,000 కోట్ల విలువైన ఎండీ (మెఫెడ్రోన్) డ్రగ్‌ను, ముడి రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు.

వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్రకు చెందిన మీరా-భయందర్, వసాయి-విరార్ పోలీసులు కొన్నాళ్లుగా ఓ డ్రగ్స్ ముఠాపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో తమ గూఢచారు లను రంగంలోకి దించి వారాల పాటు రహస్య ఆపరేషన్ నిర్వహించారు. ముఠా మూలాలు హైదరాబాద్‌లోని చర్లపల్లిలో ఉన్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు, స్థానిక ఫ్యాక్టరీపై మెరుపుదాడి చేశారు. ‘

వాఘ్దేవి ల్యాబ్స్’ అనే నకిలీ లైసెన్స్‌తో నడుస్తున్న ఈ ఫ్యాక్టరీలో అత్యాధునిక పరికరాలతో భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు.ఈ దాడిలో ఫ్యాక్టరీ యజమాని, రసాయన నిపుణుడైన శ్రీనివాస్‌తో పాటు అతని సహచరుడు తానాజీ పాతే, ఓ విదేశీయుడు సహా మొత్తం 12 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

నిందితుల నుంచి ప్రాథమి కంగా 100 గ్రాముల ఎండీ డ్రగ్, రూ. 25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఫ్యాక్టరీలో జరిపిన సోదాలలో డ్రగ్స్ తయారీకి వినియోగించే సుమారు 32,000 లీటర్ల రసాయనాలతో పాటు, భారీ ఉత్పత్తి యూనిట్లను కూడా సీజ్ చేశారు.ఈ ఫ్యాక్టరీ నుంచి తయారైన మాదకద్రవ్యాలను మహారాష్ట్రతో పాటు అనేక ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇంత పెద్ద నెట్‌వర్క్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ కేసులో ఇంకా ఎవరెవరికి సంబంధాలున్నాయనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.


# 2,కోట్ల 35,లక్షల 95, వేలు పలికిన బండ్లగూడ గణపతి లడ్డు



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 06

వినాయక చవితి ఉత్సవాల్లో లడ్డువేలానికి ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది, గణనాథుని చేతిలో నవరాత్రులు పూజలు అందుకున్న ఆ మహా ప్రసాదాన్ని సొంతం చేసుకుంటే తమకు శుభం కలుగుతుందని భోగభాగ్యా లు దక్కుతాయని భక్తుల నమ్మకం. దీంతో భక్తులు ఎంతైనా వెచ్చించి వేలంలో లడ్డూను దక్కించుకో వడానికి సిద్ధపడతారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ లోని బండ్లగూడ కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో శుక్రవారం రాత్రి జరిగిన వేలం పాట గత రికార్డులను బ్రేక్ చేసింది. ఎవరూ ఊహించలేని రీతిలో ఏకంగా రూ. 2 కోట్ల 31 లక్షల 95 వేలు పలికింది. ఈ భారీ మొత్తాన్ని వెచ్చించి భక్తులు లడ్డూను దక్కించుకున్నారు. దీంతో గతేడాది నమోదైన రూ. 1.87 కోట్ల రికార్డు బ్రేక్ అయ్యింది. కాగా బాలాపూర్ లడ్డూ వేలంపాట ప్రారంభమైంది గణేశ చతుర్థి ఉత్సవాల్లో అత్యంత ఆసక్తికరమైన సంఘటనలలో హైదరా బాద్‌లోని బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలం ఒకటి. ఈసారి కూడా బాలాపూర్ లడ్డూ భారీ ధరను దక్కించుకుంటుందన్న ఊహాగానాలు ఉన్నాయి. బాలాపూర్ లడ్డూ వేలం పాట ఇప్పటికే ప్రారంభ మైంది. మొత్తం 38 మంది వేలంపాట పాడుతున్నారు. గతేడాది సెప్టెంబర్ 17న జరిగిన వేలంలో బాలాపూర్ గణేశ్ లడ్డూ రూ.30.01 లక్షలకు రికార్డు స్థాయిలో వేలం వేశారు.

# త్వరలోనే నీరవ్ మోదీ అరెస్ట్. రంగం సిద్ధం!



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6

బ్రిటన్ క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ (సి పి ఎస్) బృందం న్యూఢిల్లీలోని తిహాడ్ జైలును సందర్శించి, అక్కడి భద్రతా ఏర్పాట్లు, ఖైదీలకు లభించే సౌకర్యాలను పరిశీలించింది.ఈ సందర్శన లక్ష్యంనేరారోపణలు ఎదుర్కొంటున్న విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, సంజయ్ భండారీ వంటి వ్యక్తులను బ్రిటన్ నుంచి భారత్కు అప్పగించే ప్రక్రియలో భాగమే అని తెలుస్తోంది.మరి నీరవ్ మోదీ అరెస్ట్ అవుతాడా? తెలియాల్సి ఉంది.

# కాళేశ్వరం విచారణలో తొలి అడుగు హైదరాబాద్‌కు సి.బి.ఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6

‘కాళేశ్వరం అవినీతి అంశంపై మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ మేరకు సీబీఐ (సి బి ఐ) డైరెక్టర్ ప్రవీణ్ సూద్ ఇవాళ హైదరాబాద్ కు వచ్చారు. కోఠీలోని సీబీఐ బ్రాంచ్ ఆఫీసులో అధికారులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికపై విచారణ నేపథ్యంలో ఆయన ఆకస్మికంగా హైదరాబాద్‌కు ప్రధాన్యతను సంతరించుకుంది. కాగా, కాళేశ్వరంపై కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిన విషయం విదితమ ఎన్ డి ఎస్ ఏ రిపోర్ట్ ఆధారంగా జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన కాళేశ్వరం నివేదికపై సీబీఐ ఎంక్వైరీ చేయాలని విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం కార్పొరేషన్ , అంతరాష్ట్ర అంశాలపై విచారించాలని ప్రతిపాదనలు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయంపై విచారించాలని లేఖలో ప్రస్తావించారు. అదేవిధంగా కాళేశ్వరంలో భారీగా అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టుల డిజైన్, క్వాలిటీ, లోపాల వల్లే నిర్మాణ వైఫల్యమని ఎన్. డిఎస్ఎ రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ప్రజాప్రతినిధుతో పాటు ప్రాజెక్టులలో భాగస్వాములైన కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రైవేట్ కంపెనీలపై విచారణ జరపాలని సీబీఐకి రాసిన లేఖలో తెలంగాణ సర్కార్ కోరింది.

ఎవరీ ప్రవీణ్ సూద్

ప్రవీణ్ సూద్ కర్ణాటక కేడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈయన ప్రస్తుతం కర్ణాటక డైరెక్టర్ జనరల్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రవీణ్ సూద్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కు కొత్త డైరెక్టర్‌గా నియమితులై 25 మే 2023న బాధ్యతలు స్వీకరించారు. మరో రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు. సుబోధ్ జైస్వాల్ తర్వాత దేశంలో అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ సూద్ కావడం విశేషం.

ఫస్ట్ అటెంప్ట్‌లోనే సివిల్స్ సాధించి

ప్రవీణ్ సూద్ 1964లో హిమాచల్ ప్రదేశ్‌లో జన్మించారు. ఆయన తండ్రి, దివంగత ఓం ప్రకాష్ సూద్ ఢిల్లీలో ఓ ప్రభుత్వ గుమాస్తా పనిచేసేవారు. ఆయన తల్లి దివంగత కమలేష్ సూద్, ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు. ప్రవీణ్ పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఐఐటీ జేఈఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. అనంతరం ఐఐటీ ఢిల్లీలో సీటు సంపాదించి అక్కడే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఫస్ట్ అటెంప్ట్‌లోనే ప్రవీణ్ సూద్ యూపీఎస్సీ (సివిల్స్) పరీక్షలో ర్యాంక్ సాధించారు. 1989లో మైసూరులో తొలి పోస్టింగ్ పొందారు. అక్కడ ఆయన వినూత్నమైన, నిజాయితీ గల పోలీసు అధికారిగా పేరు పొందాడు.

వివిధ హోదాల్లో

ప్రవీణ్ సూద్ 1999లో మారిషస్ ప్రభుత్వానికి పోలీసు సలహాదారుగా మూడేళ్లు అక్కడే విధులు నిర్వర్తించారు. ఆ తరువాత మైసూర్ పోలీస్ కమిషనర్ 2004 నుంచి 2007 వరకు పనిచేశారు. 2008, 2011లో బెంగళూరు కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కంప్యూటర్ వింగ్‌కు అధిపతిగా ఉన్నారు. అదేవిధంగా 2013 నుండి 2014 వరకు కర్ణాటక రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగారు. అనంతరం కర్ణాటక హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేసిన అనుభవం ప్రవీన్ సూద్ సొంతం.

# పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఘనంగా నిర్వహించిన గణేష్ విగ్రహ ఊరేగింపు





ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6

జీలుగుమిల్లి కాపుల బజార్లో ఘనంగా నిర్వహించిన గణేష్ విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి వేడుకలు ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీక అని తెలిపారు. పండుగలు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, యువతలో సేవా భావం, సమాజ పట్ల బాధ్యత పెరగాలని సూచించారు.ఉత్సవంలో పాల్గొన్న ప్రజలకు ఎమ్మెల్యే గారు శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్థానిక కమిటీ సభ్యుల కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,బిజెపి నాయకులు


కోలా ధర్మరాజు,కోలా లక్ష్మణ్,జనసేన నాయకులు కోలా మధు,పాలోజి దుర్గా ప్రసాద్,నారగాని నరేంద్ర,చామన శేఖర్,కొట్టే శాంతి కుమార్,అనిల్,సురేష్,రాజేష్ స్థానిక ప్రజలు, యువత,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెప్పుకోలేనంత అన్యాయం జరుగుతున్న గిరి పుత్రులు జిల్లా కన్వీనర్ సతీష్



నూ గూరు వెంకటాపురం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6ఆదివాసి హక్కులు, చట్టాలు, సంక్షేమ ఫలాలు పొందవలసిన గిరి పుత్రులకు తీవ్ర అన్యాయం ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ శనివారం నాడు వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్%డ%బి గెస్ట్ హౌస్ నందు ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని దేశ పార్లమెంటులో ఆర్.టి.ఐవేసి 342 ఆర్టికల్ ప్రకారం 1976 లంబాడీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్టీలుగా గుర్తింపు లేదని పత్రాలను సంపాదించి 2011లో హైకోర్టులో మొదటిసారిగా లంబాడీలపై కేసు నమోదు చేయించిన ఆదివాసి సంక్షేమ పరిషత్, ఉమ్మడి సంఘాలకు మాత్రమే ఉందని అన్నారు.1976 సంవత్సరంలో అమల్లోకి వచ్చిన ఎస్ సి,ఎస్ టి ఆడినన్స్ చట్టం ప్రకారం మూడు వర్గాలను ఎస్టీలుగా పేర్కొనబడిన కులాలను బంజారా,సుగాలీలను పరిగణించలేదు.వీళ్ళు అసలైన ఆదివాసులు కాదని వాళ్ళను ఎస్టి జాబితాలో పరిగణించడం వల్ల విద్య, ఉద్యోగం సంక్షేమ పథకాలలో అక్రమంగా లబ్ధి పొందుతున్నారని మండిపడ్డారు. ఆదివాసులకు భిన్నమైన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు,ఎన్నో హక్కులు చట్టాలు సంక్షేమ పథకాలు కలిగి ఉన్నప్పటికీ కూడా పొందవలసిన గిరిపుత్రులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఆదివాసి సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసియువతి, యువకులు కలిసికట్టుగా ఐక్య ఉద్యమాలు చేపట్టాలని ఆదివాసి అస్తిత్వం కాపాడాలని పెద్ద ఎత్తున ఆదివాసులు కలిసికట్టుగా ఉద్యమం చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆదివాసి సమాజానికి పిలుపునిచ్చారు.లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు కృష్ణ బాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,కార్యదర్శి కుర్సం శంకర్,తాటి నాగరాజు, రఘు,రాజ్ కుమార్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# రేపు రాత్రి 9:58 గంటలకు చన్ద్రగ్రహణం ప్రారంభమై, ఉదయం 1:26 గంటలకు ముగుస్తుంది. ఇది ఒక అందమైన ఖగోళిక సంఘటన!



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6 చంద్రగ్రహణం అనేది చంద్రుడు, భూమి మధ్య ఉండే ఒక ఖగోళిక సంఘటన. చంద్రగ్రహణం ఏర్పడే సమయంలో భూమి చంద్రుణి మధ్యన ఉంటుంది, దాంతో చంద్రుడు భూమి నీరసమానంగా ఉండే నీడలో ఉండి పోతాడు. ఈ కారణంగా చంద్రుడు అంధకారంలోకి వెళ్లినట్టు కనిపిస్తాడు. ఇది పూర్తి చంద్రగ్రహణం అయితే, చంద్రుడి వెలుగులోని చాలా భాగం అంధకారంలోకి వెళ్తుంది. ఇది సాధారణంగా పూర్తిగా లేదా భాగికంగా ఉండి, ఖగోళిక సందర్భాలపై ఆధారపడి ఉంటుంది.

# రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోడీ భేటీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

ప్రధానమంత్రి నరేంది ద్ర మోడీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో రాష్ట్రపతి భవన్లో భేటీ అయ్యారు. ప్రధాని అమెరికా పర్యటనను రద్దు చేసుకున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. పర్యటన రద్దుకు గల కారణాలు, తాజా రాజకీయ పరిణామాలపై ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం.

# జర్మన్ భాష పై సీడా అఫ్ అందించిన మంత్రి నారా లోకేష్ సహకారం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, మంత్రి నారా లోకేష్ సహకారంతో జర్మన్ భాషపై సీడాప్ అందించిన శిక్షణను సద్వినియోగం చేసుకుని, కలను సాకారం చేసుకున్నామని జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలు పొందిన యువత తమ మనోగతాన్ని వెల్లడించారు.

# విజయవాడ ఏపీ లిక్కర్ స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి మధ్యంతర బెయిల్.




**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విజయవాడ ఏసీబీ కోర్టు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఏసీబీ కోర్టు అనుమతి. ఈ నెల 11న తిరిగి సరెండర్ కావాలని మిథున్‌రెడ్డికి కోర్టు ఆదేశం.

# హైదరాబాద్ కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ వినాయక లడ్డూ వేలం చరిత్ర



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

2018లో రూ.25 వేలతో మొదలై.. ఈ సంవత్సరం రూ.2 కోట్ల 31 లక్షల 74 వేలకు వెళ్ళిన వినాయక లడ్డూ 80 విల్లాల ఓనర్స్ 4 గ్రూపులుగా ఏర్పడి బిడ్ తరహా వేలం ఈ వేలం డబ్బులను ఆర్వీ దియా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా 42 ఎన్జీవోలకు ఆర్థికసాయం.. వృద్ధాశ్రమాలు, స్త్రీ సంక్షేమం, జంతు సంరక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టనున్న కమ్యూనిటీ సభ్యులు.

# వాలంటీర్ల విధులు మాతో చేయించొద్దు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హిందూపురం గ్రామ, వార్డుల్లో వాలంటీర్లు నిర్వహించాల్సిన విధులను కార్యదర్శులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయడం తగదని గ్రామ, వార్డు సచివాలయాల ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. వాలంటీర్ల విధులను చేయాలని ప్రభుత్వం ఆదేశించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శనివారం విధులు బహిష్కరించి మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ వాలంటీర్లు చేయాల్సిన పనులను తమతో చేయించడం సరికాదన్నారు. వాటిని తాము బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

# ఈ నెల 8న టీపీసీసీ కార్యవర్గ సమావేశం



**హైద్రాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

తెలంగాణ కాంగ్రెస్ కమిటీ (టి పి సి సి ) విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం ఈ నెల 8న గాంధీ భవన్లో జరగనుంది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించనున్న ఈ సమావేశానికి ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరుకానున్నారు. స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లు, ఇతర రాజకీయ అంశాలపై ఇందులో చర్చించనున్నారు.

# మద్యం కుంభకోణం కేసులో జగన్ సోదరుడు అనిల్‌రెడ్డి!



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ సోదరుడైన వైఎస్ అనిల్‌రెడ్డి (జగన్ పెదనాన్న వైఎస్ జార్జిరెడ్డి రెండో కుమారుడు) ప్రమేయం, పాత్రపై సిట్‌కు కీలక ఆధారాలు లభ్యమయ్యాయి.


# ఖైరతాబాద్ బడాగణేశ్ శోభాయాత్ర ప్రారంభం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

వేలాది మంది భక్తుల నడుమ ఖైరతాబాద్ బడా గణేశ్ శోభాయాత్ర ఇవాళ ప్రారంభమైంది. రాజ్‌ధూత్ హెూటల్, టెలిఫోన్ భవన్, సెక్రటేరియట్ మీదుగా ట్యాంక్ బండ్ చేరుకుంటుంది. మధ్యాహ్నం 2 గంటలకు నిమజ్జనం పూర్తయ్యే అవకాశం ఉంది. ఎన్టీఆర్ మార్గ్‌లో నాలుగో నంబరు స్టాండులో నిమజ్జనం చేయనున్నారు. ఇందుకోసం అక్కడ బాహుబలి క్రేన్‌ను ఏర్పాటు చేశారు. ఖైరతాబాద్ మహాగణపతి శోభాయాత్ర కోసం పోలీసులు భారీబందోబస్తు చేపట్టారు.

# వాహనాల ధరలు తగ్గించిన టాటా మోటార్స్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

జీఎస్టీ ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ రూ.75 వేల నుంచి రూ.1.45 లక్షల వరకు తగ్గింపుఈ నెల 22 నుంచి అమల్లోకి రానున్న కొత్త ధరలు

# ప్రత్యేక అధికారుల నియామకం.. టీటీడీ ఉద్యోగుల ప్రమోషన్లకు ఆటంకం

**శ్రీవాణి టిక్కెట్ల నిధులు నేరుగా టీటీడీకే చెందేలా చర్యలు తీసుకోండి..**

**ఏ టిటిడి ఉద్యోగుల ఇళ్ల స్థలాల కాలనీలో పూర్తిస్థాయి అభివృద్ధి పనులు చేపట్టండి..**

**ఏ టిటిడి బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడును. కలిసిన ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ**

**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**



తిరుమల తిరుపతి దేవస్థానం లో శాశ్వత ఉద్యోగాల నియామకం చేపట్టకుండా చాలా ఏళ్ల తరబడి నిర్లక్ష్యం వహిస్తున్న కారణంగా పరిపాలనలో జవాబు దారి తనం లేకుండా పోతుందని టీటీడీ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థలో ఏదైనా అవినీతి అక్రమాలు తప్పులు జరిగినప్పుడు శాశ్వత ఉద్యోగుల పైన అయితే శాఖా పరమైన చర్యలు తీసుకునేందుకు వీలవుతుందని అన్నారు. అలాకాకుండా విశ్రాంత ఉద్యోగులను ప్రభుత్వ అధికారులను కాంట్రాక్ట్ పద్ధతిపై తీసుకుంటే నిర్వహణ లోపం కారణమే కాకుండా టీటీడీ ఉద్యోగుల ప్రమోషన్లకు ఆటంకం ఏర్పడుతోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా ఈ విధమైన పరిస్థితి ఉద్యోగులకు ప్రమోషన్లు లేకుండా అర్హులైన వారంతా ఇబ్బందులు పడుతున్నారని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు దృష్టికి తీసుకువచ్చారు.

శుక్రవారం తిరుమలలో చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో బి ఆర్ నాయుడు ను టిటిడి ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జి. వెంకటేశం, జి. వెంకటరమణారెడ్డి, జె. భాస్కర్(జెబి), ఎం. ప్రసాదరావు, ఎ. వాసు, కె. ఇందిర, మహేష్, కృష్ణమూర్తి, నీమియనాయక్, సురేష్ తదితరులు కలిశారు. టిటిడి ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.

టిటిడి ఆధ్వర్యంలో దేశంలోని పలు ప్రాంతాల్లో నిర్మితమవుతున్న ఆలయాల నిర్వహణ కోసం ప్రత్యేక అధికారులను నియామకం కోసం నోటిఫికేషన్ జారీ చేయడానికి ఉద్యోగస్తులు చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై చైర్మన్ బి.ఆర్ నాయుడు మాట్లాడుతూ, తిరుమల తిరుపతి ల కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఆలయాలలో పర్యవేక్షణ కోసం టిటిడి ఉద్యోగులు ముందుకు రావడంలేదని, ఈ కారణంగానే విశ్రాంత అధికారులతో ప్రత్యేక అధికారుల నియామకాన్ని చేపట్టాలని టిటిడి చర్యలు తీసుకుందన్నారు. టీటీడీలో శాశ్వత ఉద్యోగాల నియామకం కోసం ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు.

విశేష ఆదరణ పొందిన శ్రీవాణి దర్శన టికెట్ల విక్రయంలో కొన్ని లోటుపాట్లను సరిదిద్దాల్సిన అవసరం ఉందని ఉద్యోగ సంఘాల నాయకులు వివరించారు. ప్రస్తుతం ?10,500 పెట్టి యాత్రికులు శ్రీవాణి టిక్కెట్లు కొంటున్నారని, అయితే వారిచ్చే డబ్బులో 500 మాత్రమే టిటిడి కి చెందుతుందని, మిగిలిన 10 వేల రూపాయలు ట్రస్ట్ రూపంలో ప్రభుత్వానికి అందుతోందని, ఆ నిధులను కూడా టీటీడీ ఖాతాలోకే జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాల నాయకులు చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. దీనిపై టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు వివరిస్తూ దళితవాడల్లో ఎక్కువగా మతమార్పిడులు జరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు అనేక ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించడం జరుగుతుందని, అందుకోసం ఖర్చు పెట్టేందుకే శ్రీవాణి ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టిక్కెట్ల నిధులు ట్రస్ట్ పేరిట ఆలయాల నిర్మాణం కోసం ఖర్చు చేయడం జరుగుతోందని అన్నారు. ఉద్యోగులు కోరిక మేరకు పిఏసి అలవెన్స్ పై మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం చిన్న సైజు రాష్ట్ర ప్రభుత్వ తరహాలో పరిపాలన సాగిస్తున్నప్పటికీ 30 కోట్ల రూపాయల లోటు బడ్జెట్ తో నడపడం టిటిడి ఉద్యోగులు గుర్తించాలని, దీని నుంచి బయటపడేందుకు కొన్ని సంస్కరణలు తీసుకోవడం జరుగుతుందని బిఆర్ నాయుడు వివరించారు.

చర్చల అనంతరం ఉద్యోగులు...

తిరుమల తిరుపతి దేవస్థానముల ఉద్యోగుల ప్రధానమైన సమస్యలపై బి.ఆర్. నాయుడుకు సమావేశమై సమస్యలను లిఖితపూర్వకంగా అందజేశారు. అందులో ముఖ్యమైనవి...

1. వడమాల పేట (పాదిరేడు)లో టిటిడి ఉద్యోగులకు కెటాయించిన ఇంటి స్థలాలకు సంబంధించి 3 లక్షల రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. అందుకు సంబంధించిన రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, వాటర్ మరియు ఎలక్ట్రిసిటీ, తుడా అనుమతులు తెప్పించి అభివృద్ధి పనులు చేయాలని విన్నవించారు.
2. పల్లంలో ఇచ్చిన 350 ఎకరాలు స్థలం రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులకు అలాట్మెంట్ ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఉద్యోగులకు కెటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధినం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
3. మిగిలిన ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు.
4. ప్రత్యేక అధికారుల నియామక నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
5. పి.సి.ఏ. (పిలిగ్రిమ్ కాంపన్జేషన్ అలవెన్స్) పెంచాలని విజ్ఞప్తి చేశారు.
6. పదోన్నతులు ఖాళీ పోస్టుల భర్తీ విషయంలో కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ విషయాలపై ఛైర్మన్ బి.ఆర్. నాయుడు సానుకూలం వ్యక్తపరిచారు. ఉద్యోగుల ఇంటి స్థలాల కాలనీల అభివృద్ధిపై సౌకర్యాలు అభివృద్ధి పనులపై ధర్మకర్తల మండలిలోఉన్నతాధికారులతో చర్చిస్తామని తెలియజేసారు.

# ఈగల్ గురికి వణుకుతున్న గంజాయి బాబులు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**




ధన్బాద్ - అలప్పుజ 13351 ట్రైన్ లో4కెజిల గంజాయి పట్టుకున్న బాపట్ల ఈగల్ టీం జాయింట్ ఆపరేషన్ రైలులో గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆంధ్రప్రదేశ్ ఈగల్ చీఫ్ అకే రవి కృష్ణ ఆదేశాలమేరకు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచనలమేరకు మాదకద్రవ్యాల తనిఖీలలో భాగంగా శుక్రవారం రాత్రి 7:30 గంటలకు బాపట్ల రైల్వేస్టేషన్లో ధన్బాద్ - అలప్పుజ 13351ట్రైన్ ను బాపట్ల నుండి చీరాల వరకు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో బాపట్ల ఎస్ బి సిఐ రాంబాబు, బాపట్ల పట్టణ ఎస్సై విజయ్ కుమార్ మరియు సిబ్బంది, బాపట్ల జి అర్ పి ఎస్ఐ సరస్వతి మరియు సిబ్బంది, చీరాల జి అర్ పి ఎస్ఐ కొండయ్య మరియు సిబ్బంది, ఈగల్ టీం దుర్గాప్రసాద్, సురేష్, డాగ్ స్క్వాడ్ టీం క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

# వరుసగా మూడోసారి లడ్డూ కైవసం చేసుకున్న బాలగౌని సాయిచరణ్ గౌడ్.

పటాన్‌చెరు మండలం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6రుద్రారం గ్రామంలో ఉన్న శ్రీ సిద్ధి వినాయక దేవాలయం గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా గణనాథుడి లడ్డూ వేలం పాట జరిగింది. మూడోసారి ఈ లడ్డూను పటాన్చెరు బీఆర్ఎస్ యువనాయకుడు బాలగౌని సాయిచరణ్ గౌడ్ సొంతం చేసుకున్నారు. ఇక్కడి లడ్డూను సాయిచరణ్ గౌడ్ 2023లో 3,50,000/- సొంతం చేసుకోగా, గత ఏడాది 6,25,000/- సొంతం చేసుకున్నాడు. ఈ ఏడాది మూడోసారి లడ్డూను 7,00,000/- లక్షలకు సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణనాథుడి లడ్డూ వరుసగా మూడోసారి మా కుటుంబానికి దక్కడం మా అదృష్టం. ఇది స్వామివారి ఆశీర్వాదంగా భావిస్తున్నాం అని అన్నారు. ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ... సాయిచరణ్ గౌడ్ కుటుంబంపై ఎల్లప్పుడూ గణనాథుడి కృప ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.



# కొన్ని సబ్జెక్టులు వీక్ గా ఉన్నానని నారాయణ సార్ దగ్గర బ్రిడ్జి కోర్సులో చేర్పించారు మంత్రి నారాయణ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

కొన్ని సబ్జెక్టుల్లో వీక్‌గా ఉన్నానని, నాన్న నన్ను నారాయణ సార్ దగ్గర బ్రిడ్జ్ కోర్సులో చేర్పించారు. ఆ రెండేళ్లు నా జీవితాన్ని మలుపు తిప్పింది.


# ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయం మూసివేత



**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

ఆదివారం ఏర్పడనున్న చంద్రగ్రహణం కారణంగా ఇంద్రకీలాద్రి ఆలయం మూసివేస్తున్నట్లు ఆలయాధికారులు ప్రకటించారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 'కవాట బంధనం' చేయనున్నట్లు తెలిపారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున ఆలయ పునఃప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఉదయం 8:30 వరకు ఆలయ శుద్ధి, స్నపనాభిషేకం, అర్చన వంటి పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు...

# ఆర్ టి ఓచలాన్ కట్టాలంటూ వాట్సప్‌కు మెస్సెజ్ క్లిక్ చేస్తే అంతే




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

హైదరాబాద్ నగరంలో మరో సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది.ఆర్టీఓ చలాన్ కట్టలంటూ వాట్సప్ ద్వారా వచ్చిన మెస్సెజ్‌లను క్లిక్ చేసిన ఇద్దరు హైదరాబాద్ నివాసితులు దాదాపు 6 లక్షలు పోగొట్టుకున్నారు.వాట్సాప్ ద్వారా పంపిన నకిలీ ఆర్టీవో చలాన్ ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత ఇద్దరు వ్యక్తులు దాదాపు రూ.6 లక్షలు మోసపోయినట్లు పోలీసులు తెలిపారు.తెలియని మొబైల్ నంబర్ల ద్వారా పంపిన ఏ లింక్‌లపై క్లిక్ చేయవద్దని లేదాఏపీకే ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని లేదా ఇన్‌స్టాల్ చేయవద్దని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఆర్థిక మోసాలను నివారించడానికి తెలియని నంబర్ల నుండి వచ్చిన ఫైళ్లను ఇన్‌స్టాల్ చేయవద్దని. ఇటువంటి యాప్‌లు రహస్యంగా బ్యాంకింగ్ వివరాలను దొంగిలిస్తాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు.ఒకసారి ఇన్‌స్టాల్ చేసిన తర్వాత,ఈ ఫైల్‌లు బాధితుడి మొబైల్ ఫోన్,బ్యాంకింగ్ వివరాలను రహస్యంగా యాక్సెస్ చేస్తాయి.దీని వలన అనధికార లావాదేవీలు.భారీఆర్థికనష్టంజరుగుతుంది"అని సైబర్ క్రైమ్ అధికారులు హెచ్చరించారు.

# తిరుమల శ్రీవారి సర్వదర్శనం భక్తులకు క్యూలైనులోకి అనుమతి నిలిపివేసిన టీటీడీ



**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

ప్రస్తుతం క్యూలైన్లలో ఉన్న భక్తులకు రేపు మధ్యాహ్నం 1 గంటకు దర్శనం పూర్తి అయ్యే అవకాశం.. చంద్రగ్రహణం కారణంగా రేపు మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ఎల్లుండి ఉదయం 3 గంటల వరకు శ్రీవారి ఆలయం మూసివేత.. ఆలయంలో పూజా కైంకర్యాలు నిర్వహించిన అనంతరం.. ఎల్లుండి ఉదయం 6 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించనున్న టీటీడీ..సర్వదర్శనం భక్తులు ఎల్లుండి ఉదయం 6 గంటలకు క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని టీటీడీ సూచన.

# బాలీవుడ్ నటి శిల్పా శెట్టి దంపతులకు లుక్ అవుట్ నోటీసులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

రూ.60 కోట్ల మోసం కేసులో శిల్పా శెట్టి, రాజ్ కుంద్రా లపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేసిన ముంబై పోలీసులు ఓ వ్యాపారవేత్తను మోసం చేసినట్లు శిల్ప శెట్టి దంపతులపై ఆరోపణలు వ్యాపారాన్ని విస్తరిస్తామని చెప్పి 2015 నుంచి 2023 వరకు తన నుంచి రూ. 60 కోట్ల వరకు తీసుకుని సొంత ఖర్చులకు వాడుకున్నారని ఆరోపణ..

# జీహెచ్ఎంసీ పరిధిలో దాదాపు 2,32,520 వినాయక విగ్రహాల నిమజ్జనం పూర్తి

| Sl.no | Zone | No of Idols immersed | | |
|---|---|---|---|---|
| | | 1.5 feet to 3 feet | Above 3 feet | Total |
| 1 | LB NAGAR | 13654 | 20633 | 34287 |
| 2 | CHARMINAR | 9623 | 9168 | 18791 |
| 3 | KHAIRATABAD | 21578 | 28625 | 50203 |
| 4 | SERILINGAMPALLY | 11652. | [illegible] | 38136 |
| 5 | KUKATPALLY | 9721 | 49126 | 58847 |
| 6 | SECUNDERABAD | 18765 | 13491 | 32256 |
| | Total | 84993 | 147527 | 232520 |

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

అన్ని పాయింట్లలో విగ్రహాల నిమజ్జనం సాఫీగా, సురక్షితంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్న జీహెచ్ఎంసీ యంత్రాంగం.

# మాజీ ప్రధానికి మన్మోహానికి పివి మెమోరియల్ పురస్కారం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

మాజీ ప్రధాని మన్మోహన్‌కు పీవీ మెమోరియల్ పురస్కారం ప్రకటించిన పి వి నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్

# ఫీజు దాహం.. చదువు దూరం..

చిలకలూరిపేట :నివాస్ న్యూస్ ప్రతినిధి ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ధనదాహంతో ముగ్గురు విద్యార్థినులు చదువుకు దూరమయ్యారు. రూ.లక్ష కడితేనే ధ్రువపత్రాలు ఇస్తామని చెప్పడంతో మరో పాఠశాలలోనైనా చదివించుకునే వీలులేకుండా పోయింది. ఇప్పటికే పీకల్లోతు కుటుంబ, ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న తల్లి ఇప్పుడు తన పిల్లల చదువులు ఎలాగని ఆవేదనకు గురవుతోంది. చిలకలూరిపేట పట్టణం దాసరి కాలనీకి చెందిన మధులతకు కృష్ణా జిల్లా నందిగామకు చెందిన గోరంట్ల నరేంద్రకుమార్‌తో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి సింధూరి, సాక్షిత, చైత్ర అనే ముగ్గురు కుమార్తెలున్నారు. వీరిని నందిగామలోని సిద్ధార్థ హైస్కూలులో చేర్పించారు. 2023 విద్యాసంవత్సరంలో పెద్ద కుమార్తె సింధూరి 7వ తరగతి, రెండోకుమార్తె సాక్షిత 4వ తరగతి, చైత్ర 2వ తరగతిలో చేరారు.

# సంగారెడ్డి గణేష్ నిమజ్జనంలో రికార్డు స్థాయిలో లడ్డు వేలం జగ్గారెడ్డి కూతురు జయ రెడ్డి 18 లక్షలకు లడ్డు సొంతం

**సదాశివ పేటమున్సిపాలిటీలో ఎమ్మెల్యే తనయుడు చింతా సాయి నాథ్ లడ్డు 2.లక్షల 50 వేలకు సొంతం**





**సంగారెడ్డి, నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

సంగారెడ్డిలో గణేష్ నిమజ్జన వేడుకల్లో భాగంగా శ్రీ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో లడ్డు వేలం రికార్డు స్థాయిలో జరిగింది. ఉత్సాహభరితమైన పోటీలో, మాజీ టి పి సి సి అధ్యక్షుడు జగ్గారెడ్డి కూతురు జయ రెడ్డి 18 లక్షల అత్యధిక ధరకు లడ్డును దక్కించుకున్నారు. ఇది జిల్లాలో ఇప్పటివరకు లడ్డు వేలంలో నమోదైన అత్యధిక ధరగా నిర్వాహకులు తెలిపారు.జయ రెడ్డి ఈ కొనుగోలు స్థానిక సాంస్కృతిక సంప్రదాయాల పట్ల గౌరవం, దాతృత్వానికి నిదర్శనమని వారు అభిప్రాయపడ్డారు. వేలం అనంతరం, శ్రీ గణేశ్వర ఆలయంలో భక్తులకు ఆ లడ్డును ప్రసాదంగా పంపిణీ చేయడం జరిగింది. ఇది భక్తి, సేవ భావాలకు ప్రతీకగా భావించారు. ఈ సందర్భంగా జయ రెడ్డి మాట్లాడుతూ, "జిల్లా ప్రజల సంక్షేమమే మా కుటుంబం లక్ష్యమన్నారు. ప్రజల కోసం జగ్గా రెడ్డి ఎల్లప్పుడూ ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నరన్నారు. రాజకీయాలు తాత్కాలికం కావచ్చు కానీ ప్రజాసేవ శాశ్వతన్నారు. ఈసారి సంగారెడ్డి గణేష్ నిమజ్జనంలో ఇంతటి ఉత్సాహభరితమైవేలం పాటలో నా అదృష్టంగా బావుస్తునని తెలిపారు. రాజకీయ నాయకుల పాల్గొనడం వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా మారిందని పేర్కొన్నారు.

సదాశివ పేట మున్సిపాలిటీలో

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లడ్డు వేలం

సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన లడ్డు వేలంపాటను భక్తులు విజయవంతంగా నిర్వహించారు. ఇందులో..

1. మొదటి లడ్డు - 2,51,000 కు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు కైవసం చేసుకున్నారు..
2. రెండవ లడ్డు - 51,000 కు శివరాజ్ పటిల్ పేట మాజీ చెర్మెన్ భర్త
3. మూడవ లడ్డు - 21,000 కురగల్ల అశోక్
4. నాల్గవ లడ్డు - 27,000 కు దిడ్డిగే ఆశిష్ (దిడ్డిగే నాగేష్)
5. ఐదవ లడ్డు - 32,000 కు మషెట్టి ప్రకాశం (బాలాజీ హాస్పిటల్) సొంతం చేసుకొన్నారు. ఆ గణేశుడు అందరిని సల్లంగా చూడాలని కోరుకున్నారు.

# ఘనంగా ముగిసిన రుద్రారం సిద్ధి గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు

**రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్చెరు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పిఏసిఎస్ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో లావణ్య , ఆలయ కమిటీ డైరెక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ విజయవంతం చేసేందుకు ఏర్పాట్లపై చర్చించిన మంత్రుల బృందం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 6 సెప్టెంబర్ 10వ తేదీన అనంతపురంలో నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై సహచర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, పి నారాయణ, సవితమ్మ, పయ్యావుల కేశవ్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లతో కలిసి స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నమీక్షించిన మంత్రి అనగాని సత్యప్రసాద్‌లి సమావేశంలో జిల్లా కలెక్టర్ , ఎస్పీ, ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు పాల్గొన్నారు సభా వేదిక, హెలిపాడ్ ఏర్పాటు చేసే స్థలాలను పరిశీలించిన మంత్రుల బృందం సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించిన మంత్రుల బృందం



ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తున్న నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రుల ఆదేశం సభకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే ప్రజలకు వాహన ఏర్పాట్లు, మంచినీటి సౌకర్యం ఇతర అవసరాలపై చర్చించిన మంత్రుల బృందం.

# కలం వీరులు - సమాజ మేల్కొలుపు సారధులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6**



జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యక్రమానికి హాజరై, ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి సమాజానికి మార్గం చూపే మహిళా జర్నలిస్టుగా నాకు ప్రత్యేక గుర్తింపు లభించడం నా జీవితంలో ఓ గౌరవనీయమైన ఘట్టం. ఈ సందర్భంలో ఎమ్మెల్యే తరపున మరియు మా తరపున తెలియజేసిన ప్రత్యేక ధన్యవాదాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆత్మీయతతో చిరు బహుమానం అందజేసిన బూర్గంపహాడ్ మండల సొసైటీ మాజీ చైర్మన్ శ్రీ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి కి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మేకల జ్యోతి జర్నలిస్టు జీవితం అంటే సులభమేమీ కాదు. వేమన చెప్పినట్లుగా: "నది లోన వెళ్తే మునిగిపోవునా? నడవని వాడెవడు బతికెదనా?" అని - కష్టాలను అధిగమిస్తూ, నిజాన్ని వెలికితీసి, సమాజానికి దారితీసే కలం వీరులు - అదే జర్నలిస్టులు. ఈ మార్గంలో నిలబడటానికి వెనుక ఒక భర్త నిలకడైన బలమై, ఆత్మవిశ్వాసం నింపుతూ, కుటుంబానికే కాదు - కలం యోధురాలి కలానికి తోడ్పడిన భుజం అవుతాడు. నన్ను అర్థం చేసుకుని, సమాజ సమస్యల కోసం నా కలం సాగించడానికి ఎంత కృషి చేసిన ప్రజలకు ధన్యవాదాలు . జర్నలిస్టులు కేవలం వార్తలు రాసే వారు కాదు. వారు ప్రజల కన్నీటి గాథలకు భాష్యం చెప్పేవారు, సమాజ మేల్కొలుపు కోసం ఆత్మధైర్యం నింపేవారు, పరిష్కార మార్గం చూపే సారధులు.

# రాష్ట్రాన్ని దొంగల్లా దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ నుంచి బహిష్కరించాలని వెంకటయ్య

వర్ధనపేట నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6

వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్ గార్లు పిలుపునిచ్చారు. ఈ రోజు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ...కేసీఆర్ కుటుంబ పాపాలు ఎమ్మెల్సీ కవిత రూపంలో బయటపడుతున్నాయి.దోచు కున్న ప్రతి పైసా బిఆర్ఎస్ నేతలు కక్కాల్సిందే అని డిమాండ్ చేశారు.

పదేళ్ల కిందట కేసీఆర్ కుటుంబ సభ్యుల ఆస్తులు,ఇప్పటి ఆస్తులకు పొంతనే లేదు.

కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ మొదలైతే బీజేపీ నీ మేనేజ్ చేసుకోవడం బిఆర్ఎస్ కు చాలా అవసరం ఈ రెండు పార్టీల మధ్య భవిష్యత్ లో జరుగబోయే రహస్య ఒప్పందాలకు అడ్డమే కవిత కాబట్టి కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది.

పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో నిర్ణయాలు చేసే వాటిలో కవిత కూడా ఒక్కరు ఆమె భాగస్వామ్యం లేకుండానే అవినీతి జరిగిందా? వాటాల పంపకాల్లో తేడాల వల్లే కవిత కోట్లాడుతుంది.

హరీష్ రావు కు – సంతోష్ రావు ల వెనుక ఉండాల్సిన కర్మ కాంగ్రెస్ పార్టీ కి రేవంత్ రెడ్డి సర్కారు కు లేదు.కాళేశ్వరం అవినీతిపై విచారణ కమిషన్ కు ఎందుకు నియమిస్తారు. ఆ కేసును లోతైన విచారణ కోసం సీబీఐ కి ఎందుకు అప్పగిస్తారు కాళేశ్వరంలో అవినీతి బయటపడ్డాక కేసీఆర్ కుటుంబములో పంచాయతీ మొదలైంది.



రాష్ట్రాన్ని దొంగల్లా దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబాన్ని,బి ఆర్ ఎస్ నేతలను తెలంగాణ నుంచి తరిమికొట్టాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని వారు అన్నారు.

ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్,మహిళా మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ,ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ తుళ్ల రవి, టెంపుల్ డైరెక్టర్ నూనవాత్ భీమా నాయక్,చిటూరి రాజు,చిదుముల్ల భాస్కర్,గుజ్జ రవీందర్ రెడ్డి,బండారి సతీష్ గౌడ్,ఎండి అక్బర్,ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు తాల్లపెల్లి యాదగిరి గౌడ్,మరుపట్ల సాయికుమార్,బూర అశోక్ గౌడ్,ఎలికట్టే చిన్న రాజు,దుబ్బాక శివ,మల్లెపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేబిస్ వ్యాధి. ఈ 6 లక్షణాలు కనిపిస్తే. నిర్లక్ష్యం చేయవద్దు!

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 6

రేబిస్ ఒక ప్రమాదకరమైన వైరస్ వ్యాధి. ఇది నరాల వ్యవస్థపై దాడి చేస్తుంది. ఒకసారి లక్షణాలు కనిపిస్తే దాదాపు ప్రాణాంతకం. కుక్కలు, గబ్బిలాలు లేదా ఇతర జంతువులు కరవడం లేదా గోకడం ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుంది. కొన్ని వారాల నుంచి నెలల వరకు ఈ వైరస్ శరీరంలో నిద్రాణంగా ఉంటుంది. అందుకే రేబిస్ లక్షణాలను ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం. రేబిస్ వ్యాధిని సూచించే 6 ప్రారంభ లక్షణాలు ఇక్కడ ఉన్నాయి. కాటు వేసిన చోట దురద, నొప్పి: రేబిస్ మొదటి లక్షణాలలో ఇది ఒకటి. కాటు లేదా గీతలు పడిన ప్రదేశంలో తిమ్మిరి, సూదులతో గుచ్చినట్లు అనిపించడం, నొప్పిగా ఉండటం లాంటివి ఉంటాయి. ఈ లక్షణాన్ని చాలామంది నిర్లక్ష్యం చేస్తారు.జ్వరం, ఫ్లూ లాంటి లక్షణాలు: ప్రారంభంలో రేబిస్ జ్వరం, అలసట, తలనొప్పి, ఒళ్లు నొప్పులు లాంటి ఫ్లూ లక్షణాలను పోలి ఉంటుంది. అందుకే చాలామంది వీటిని మామూలు ఫ్లూ అని భావిస్తారు. జంతువు కాటు తర్వాత ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. అధికంగా లాలాజలం , మింగడంలో ఇబ్బందులు: వైరస్ నరాల వ్యవస్థలో వ్యాపించడం వల్ల మింగడం కష్టంగా మారుతుంది. దీనివల్ల నోటిలో అధికంగా లాలాజలం ఊరుతుంది. నీళ్లు తాగడానికి ప్రయత్నించినప్పుడు గొంతులోని కండరాలు పక్షవాతానికి గురై, ఊపిరాడనట్లు అవుతుంది. హైడ్రోఫోబియా (నీటి భయం): నీటిని చూసినా, దానిగురించి ఆలోచించినా భయపడటం రేబిస్ ప్రధాన లక్షణం. ఇది గొంతు కండరాలలో వచ్చే నొప్పి, పక్షవాతం వల్ల జరుగుతుంది. గందరగోళం, ఆందోళన: వైరస్ మెదడులోకి చేరినప్పుడు, గందరగోళం, చిరాకు, ఆందోళన లాంటి లక్షణాలు



కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో హింసాత్మకంగా ప్రవర్తిస్తారు. ఈ మానసిక మార్పులను చాలామంది మానసిక సమస్యలు అని అనుకుంటారు. కండరాల నొప్పులు, పక్షవాతం: చివరి దశలో కండరాల నొప్పులు, ముఖ్యంగా మెడ, వెనుక భాగంలో నొప్పులు ఉంటాయి. వ్యాధి ముదిరినప్పుడు కాటు వేసిన చోటు నుండి పక్షవాతం ప్రారంభమవుతుంది. చికిత్స లేకపోతే అది ప్రాణాంతకం. వెంటనే చికిత్స అవసరం రేబిస్ ఒక ప్రాణాంతక వ్యాధి. అయితే లక్షణాలు కనిపించడానికి ముందు చికిత్స తీసుకుంటే దానిని వంద శాతం నివారించవచ్చు. ఒక జంతువు కాటు లేదా గీతలు పడినప్పుడు వెంటనే గాయాన్ని శుభ్రం చేసి, వైద్య నిపుణుడిని సంప్రదించాలి. సరైన సమయంలో వ్యాక్సిన్ తీసుకుంటే పూర్తి రక్షణ లభిస్తుంది.గమనిక: ఈ కథనంలో ఇచ్చిన సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. ఇది వైద్య సలహాకు ప్రత్యామ్నాయం కాదు. జంతువుల కాటు, గీతలు పడినప్పుడు వెంటనే వైద్య నిపుణుడిని సంప్రదించండి.

# విద్యార్థులపై పిడిగుద్దులు

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల సమస్యలపై గొంతెత్తిన విద్యార్థులపై రాష్ట్రప్రభుత్వం పోలీసుల చేత పిడిగుద్దుల వర్షం కురిపించింది. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరిన వారిపై కర్కశత్వం ప్రదర్శించి అరెస్టులు చేయించింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జివో 77 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ 'చలో విజయవాడ' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. విజయ వాడలో లెనిన్ సెంటర్‌కు చేరుకున్న విద్యార్థులు అక్కడి నుంచి అలంకార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చౌక్‌లోనే ధర్నా చేపట్టారు. అక్కడి నుంచి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు విద్యార్థులు బయలుదేరారు. ఈ నేపథ్యం లో విద్యార్థులను పోలీసులు అన్ని వైపుల నుంచి ముట్టడించి, ఎటూ వెళ్లనివ్వకుండా బారికేడ్లతో నిర్బంధించారు. వాటిని ఛేదించుకుంటూ విద్యార్థులు క్యాంపు కార్యాలయం వెళ్తుండగా పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సుమారు గంటపాటు ఆ ప్రాంతమంగా రణరంగంగా మారింది. దొరికిన వారి ని దొరికినట్లు పోలీసులు పిడిగుద్దులు గుద్దుతూ, ఈడ్చుకుంటూ పోలీస్ వ్యాన్‌లో ఎత్తిపడేశారు. విద్యార్థినుల పట్ల అమానుషంగా ప్రవర్తించారు. కాళ్లు,చేతులు మెలిపెట్టడంతోపాటు వారి చున్నీలను లాగేశారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నానికి చెందిన విద్యార్థిని కావ్య మోచేయి విరిగింది. విజయవాడకు చెందిన యశస్వి, ఉమా సొమ్మసిల్లి పడిపోయారు. సుమారు 200 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి, వివిధ స్టేషన్లకు తరలించారు. వారిలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు పి రామ్మోహన్‌రావు, కె ప్రసన్నకుమార్, నాయకులు ఎల్‌జె నాయుడు, వెంకటేష్, రవి, పవిత్ర, జ్యోతి, సమీరా, రాజా తదితరులున్నారు.

# యూరియా కోసం అగచాట్లు

విజయనగరం. నివాస్ న్యూస్ ప్రతినిధి యూరియా కొరతతో అన్నదాతలకు తిప్పలు తప్పడం లేదు. తెల్లవారుజాము నుంచే ఆధార్‌కార్డు పట్టుకొని క్యూ లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజంతా నిల్చున్నా ఒక్క బస్తా కూడా దొరక్క వెనుతిరుగుతున్నారు. పురుగు మందులు దుకాణాల యజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే విమర్శలు నేపథ్యంలో అధికారులు అప్రమత్తమై ప్రయివేట్ దుకాణాల వద్ద ముందుగా టోకెన్లు ఇచ్చి క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అన్నం, నీళ్లు లేకుండా ఎండలో నిరీక్షించినప్పటికీ చాలామంది రైతులుకు యూరియా దొరక్క నిరాశతో వెనుదిరుగుతున్నారు. జిల్లా ఉనతాధికారులతో పాటు, వ్యవసాయ అధికారులు సరిపడా యూరియాను రైతు సేవా కేంద్రాల వద్దకు నేరుగా చేరే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. నాట్లు వేసి రోజులు గడుస్తున్నా ఎరువులు లేకపోవడంతో చేలు ఎదుగుదల ఉండదని రైతులంతా ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం అందరికీ యూరియా అందిస్తామని అంటున్నారు.విజయనగరంజిల్లా గజపతినగరం రైతు సేవా కేంద్రం 2 వద్ద శనివారం వ్యవసాయ అధికారులు వారి సిబ్బంది స్లిప్పులు పంపిణీ చేసి, మెంటాడ రోడ్డు లో ఉన్న సత్య ట్రేడర్స్ గొడౌన్లో యూరియా ఒక్కో రైతుకు ఒక్కో బస్తా చొప్పున 267 బస్తాలు పంపిణీ చేశారు. కాలం రాజుపేట, పిడిశిల , పాత శీరంగరాజుపురం, కొత్త శ్రీరంగరాజుపురం, డోలపాలెం, సీతారాంపురం గ్రామంలో రైతు సేవ కేంద్రాల వద్ద 267 యూరియా బస్తాలు పంపిణీ చేసినప్పటికీ కొంతమంది రైతులు యూరియా అందక వెనుతిరిగారు. గజపతినగరం పిఎసిఎస్‌లో నిల్వ ఉన్న 267 యూరియా బస్తాలను తెల్లవారుజాము నుంచి వ్యవసాయ అధికారులు పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది సహకారంతో ఇ–పాస్ యంత్రాల్లో ఆధార్ నమోదు చేసి రైతుకు ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేశారు. డెంకాడ మండల కేంద్రంలో పిఎసిఎస్ వద్ద పోలీసు పహారాలో రైతులకు యూరియాను అందజేశారు.

# అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?



ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా. విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది. ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు .2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది. రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది. మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.

# అందరూ నా పనైపోయిందనుకున్నారు: సేతుపతి


విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ సేతుపతి మహారాజా సినిమాకు ముందు హీరోగా చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడుతూనే వచ్చాయి. విడుదల1, విడుదల2కు పేరైతే వచ్చింది కానీ కమర్షియల్ గా మాత్రం ఆ రెండు సినిమాలు పెద్దగా సక్సెస్ అవలేదు. కానీ సేతుపతి విలన్ గా చేసిన సినిమాలు మాత్రం మంచి ఆదరణ పొందాయి. విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. అలాంటి టైమ్ లో సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా వచ్చిన మహారాజా సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సేతుపతి కెరీర్ లోనే మహారాజా మైల్ స్టోన్ మూవీ అయిపోయింది. కెరీర్ ముగిసిందనే టైమ్ కు మహారాజా సినిమా తనను మళ్లీ నిలబెట్టిందని రీసెంట్ గా సేతుపతి ఓ వేడుకలో తెలిపారు. స్టార్ బోల్డ్ ట్రీట్ ఓ అవార్డు ఫంక్షన్ లో మహా



రాజా మూవీకి బెస్ట్ యాక్టర్ అవార్డు రాగా, అవార్డు తీసుకున్న తర్వాత సేతుపతి ఈ మూవీ గురించి మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. 2-3 ఏళ్లుగా తన నుంచి వచ్చిన సినిమాలేవీ బాగా ఆడలేదని, సరైన టైమ్ లో వచ్చిన మహారాజా తనను నిజంగానే మహారాజాను చేసిందని, ఈ మూవీకి ఇన్ని ప్రశంసలొస్తాయని ఊహించలేదని, చైనాలో ఎక్కువ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా మహారాజా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాలో ఎలాంటి సాంగ్స్, అనవసరమైన ఫైట్స్ లేకుండా కేవలం కథతోనే మహారాజా సినిమాను నడిపించాడు డైరెక్టర్ నిథిలన్. కథతో పాటూ సేతుపతి తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో సినిమాను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లాడు. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా మహారాజా సినిమాకు మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇదిలా ఉంటే విజయ్ సేతుపతి మహారాజా తర్వాత కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. వచ్చిన కథలన్నీ ఒప్పుకోకుండా, బాగా నచ్చిన కథల్ని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. కథ బాగుండి తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్నే ఎంచుకుని వాటిని మాత్రమే చేయాలని సేతుపతి నిర్ణయించుకున్నారట. ఇక మీదట రెగ్యులర్ గా ఉండే విలన్ పాత్రలకు కూడా సేతుపతి నో చెప్తాడని అంటున్నారు.

# శ్రీలీల మళ్లీ పుంజుకుంటుందిగా..!

కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. స్టార్ బోల్డ్ ట్రీట్ ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా



చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది.

నివాస్ న్యూస్

# ఇస్మార్ట్ బ్యూటీ.. ఇచ్చి పడేస్తుంది..!



గ్లామర్ ఫీల్డ్ లో గెలవాలంటే వారికి తోచినట్టు కాదు ప్రేక్షకులకు నచ్చినట్టు ఉండాల్సి ఉంటుంది. ఎప్పుడూ కేవలం నటనతోనే ఆదరిస్తానంటే ఒప్పుకోరు హీరోయిన్ అన్నాక గ్లామర్ యాంగిల్ కూడా చూపించాల్సిందే. ఇప్పుడొస్తున్న భామల్లో అలా ఫిక్స్ అయి వచ్చే వారే ఎక్కువమంది ఉన్నారు. వారిలో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఒకరు. సుధీర్ బాబు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నభా మొదటి సినిమాతోనే తనలో నటిని పరిచయం చేసి మెప్పించింది. ఇక పూరీ చేతిలో పడ్డాక అమ్మడి ఫేట్ మారిపోయింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఊర మాస్ పాత్రలో నభా నటేష్ అదరగొట్టేసింది. ఆ సినిమాతో నభాకి రావాల్సిన క్రేజ్ వచ్చేసింది. అయితే అలా వచ్చిన ఆ పాపులారిటీని అమ్మడు సరిగా వాడుకోలేకపోయింది. యువ హీరోలతో సినిమాలైతే చేస్తుంది కానీ కథల సెలక్షన్స్ కుదరక అమ్మడు కెరీర్ లో డీలా పడ్డది. నితిన్ మాస్ట్రో తర్వాత చేతిలో సినిమాలేవి లేకపోయినా సోషల్ మీడియాలో రకరకాల ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది నభా నటేష్. క్రిస్ మస్ సందర్భంగా నభా నటేష్ మరోసారి తన లేటెస్ట్ ఫోటో షూట్ తో రెచ్చిపోయింది. తొడల అందాలు కనిపించేలా అమ్మడు చేస్తున్న ఈ గ్లామర్ షో సోషల్ మీడియాలో అమ్మడి మైలేజ్ కి మంచి హైప్ ఇస్తున్నాయని చెప్పొచ్చు.